# NATIONAL SERVICE SCHEME

# K.B. N. COLLEGE (A): VIJAYAWADA

# WANT TO BE A PART OF SOCIETY

# BLOOD DONATION CAMP

# 15/08/2021

On the occasion of Independence Day, 15th August 2021, the NSS Units of Kakaraparthi Bhavanarayana College, organized Blood donation and Planting programmes.

Sri Velampalli Srinivasa Rao, Minister for Endowments, was the chief guest on the occasion, said that those who have a chance in the community should help their fellow man. Blood donation is equivalent to life donation. Everyone should donate blood. Tricycles sets from Velampalli Foundation were handed over to the disabled. The event was attended by City Mayor Smt. Rayana Bhagyalakshmi, College Secretary Sri T. Srinivasu, Treasurer Sri.Annam Ramakrishna Rao, College Principal Sri E Vara Prasad, Dr. K. Naveen Kumar, Vice-Principal, Sri P.L. Ramesh, Director, Academic & Planning, NSS Program Officers V. Seshagiri Rao, D Pawan Kumar and others were present.




Hearty Welcome



# సమాజ సేవలో భాగస్వాములు కావాలి

**మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు**

**వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ):** ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో కళాశాలతో పాటు వివిధ సంస్థలు, నాయకుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.కళాశాల ఎన్ఎస్ఎస్, రెడ్‌క్రాస్ సొసైటీ విభాగాల ఆధ్వర్యంలో రక్తదానం, మొక్కలు నాటడం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కటింగ్‌లు, బొకేలు లేకుండా నిరాడంబరంగా పలు సేవా కార్యక్రమాలతో వేడుకలను నిర్వహించారు. మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ సమాజంలో అవకాశమున్న వారు తోటి వారికి సాయమందించాలన్నారు. తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందని చెప్పారు. అనంతరం ఏపీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ కాజా ఆధ్వర్యంలో జర్నలిస్టులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. పార్టీ నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రై సైకిళ్లను దివ్యాంగులకు అందజేశారు. శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తకాలు, ఇతర స్టేషనరీ పంపిణీని, పలు సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్లు, టవల్స్ పంపిణీని మంత్రి ప్రారంభించారు. ఎమ్మెల్సీ కరీమున్నీసా, ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఆసిఫ్, ఏపీ కాపు సంక్షేమ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం చైర్మన్ పైలా సోమినాయుడు, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షులు బొప్పన భవకుమార్ తదితరులు మంత్రికి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కేబీఎన్ కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు, కోశాధికారి అన్నం రామకృష్ణారావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు మహాదేవు అప్పాజీరావు, పి.చైతన్యరెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి వెలంపల్లి



ట్రైసైకిల్ అందిస్తున్న దృశ్యం

సాక్షి Mon, 16 August 2021
https://epaper.sakshi.com/c/62496100

# సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

**మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు**

**వన్‌టౌన్, ఆగస్టు 15 (ప్రభన్యూస్) :** ప్రతి ఒక్కరూ సామాజిక సేవల్లో భాగస్వాములు కావాలని అప్పుడే సమాజంలో శాంతిసమానత్వాలు వర్ధిల్లుతాయని దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో ఆ సంస్థతో పాటుగా వివిధ సంస్థలు, నాయకుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ఎన్ఎస్ఎస్, రెడ్‌క్రాస్ సొసైటీ విభాగాల ఆధ్వర్యంలో రక్తదానం, మొక్కలు నాటడం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో అవకాశమున్న వారు తోటి వారికి సాయమందించాలన్నారు. తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఏపీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ కాజా ఆధ్వర్యంలో జర్నలిస్టులకు నిత్యావసరాల పంపిణీని నిర్వహించారు. అలాగే పార్టీ నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రైసైకిల్స్‌ను దివ్యాంగులకు అందజేశారు. శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తకాలు ఇతర స్టేషనరీ పంపిణీని మంత్రి ప్రారంభించారు. అలాగే పలు సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్లు, టవల్స్ పంపిణీని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు కరిమున్నీసా, ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ షేక్ ఆసిఫ్, ఏపీ కాపు సంక్షేమ డవలప్‌మెంట్‌కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఛైర్మన్ పైలా సోమినాయుడు, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షులు బొప్పన భవకుమార్ తదితరులు మంత్రికి శుభకాంక్షలు తెలియజేసి ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కేబీఎన్ కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు, కోశాధికారి అన్నం రామకృష్ణారావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు మహాదేవు అప్పాజీరావు, పీ.చైతన్యరెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు, కృష్ణాజిల్లా హోల్‌సేల్ డ్రగ్‌ట్రేడ్ అసోసియేషన్ కార్యదర్శి పల్లపోతు మురళీ కృష్ణ, ఏపీ టెక్స్‌టైల్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చు వెంకటప్రసాద్, ఆర్యవైశ్య సంఘం నేతలు పెనుగొండ సుబ్బరాయుడు, పోకూరి రమేష్, దేవాదాయశాఖ, నగరపాలక సంస్థ పోలీసుశాఖ అధికారులు పాల్గొన్నారు.



మొక్కను నాటుతున్న మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు

విజయవాడ ఆంధ్రప్రభ Mon, 16 August 2021
https://epaper.prabhanews.com/c/62499933